




# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

మంగళవారం 20 మే 2025


# రెండేళ్లలో ఆరు జాతీయ, అంతర్జాతీయ -రికార్డులు సాధించిన బుడతడు.

## : రికార్డుల బుడతడు రుద్రాన్ష్ ను అభినందించిన కలెక్టర్ వల్లూరు క్రాంతి.

◆ చిన్న వయస్సులో ఎక్కువ దూరం నడిచిన నేపథ్యంలో రికార్డులు సాధించిన రుద్రాన్ష్.



మిగతా 8లో

# మున్సిపల్ కార్యాలయం సాక్షిగా అక్రమ వెంచర్



మారిపోతున్నాయి అని బహిరంగగానే చర్చించుకుంటున్నారు..

◆ రోడ్లు, విద్యుత్ స్తంభాలు వేసి కొనుగోలుదారులను బురిడీ కొట్టిస్తున్నారు..

◆ కోర్టు పరిధిలో ఉన్న 1064 సర్వే నంబర్..

◆ కూత వేటు దూరంలో మండల రెవెన్యూ కార్యాలయం & మున్సిపల్ కార్యాలయం... చర్యలు మాత్రం శూన్యం అధికారులంతా గప్చుప్..

◆ అమీన్ పూర్ మున్సిపల్ కార్యాలయం సాక్షిగా అక్రమ వెంచర్ నిర్మాణాన్ని సాగిస్తూ ఈ అక్రమ దందాకు తమ వంతు సహకారం అందిస్తున్నట్లు ఆ ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు..

◆ రెండు ఎకరాల పైచిలుకు భూమిని 120,180, 200 గజాల ప్లాట్లుగా విభజించి విక్రయాలు జరపడంతో కోట్లల్లో చేతులు



మిగతా 5లో

# రైతుల సంతోషమే మా ప్రభుత్వ ధ్యేయం

## : ఎస్టిఎస్ డిసి నిధుల ద్వారా రైతుల పొలంలో బోరును వేయించిన ఎమ్మెల్యే





మిగతా 4లో

# డ్రైవింగ్ సరదా....

# ఓ నిండు ప్రాణం బలి

- గ్రౌండ్లో ఆడుకుంటున్న పిల్లలపైకి దూసుకెళ్లిన కారు..
- అక్కడికక్కడే మణిధర్ వర్మ మృతి...
- తీవ్ర గాయాలతో ఏకవాణి చికిత్స పొందుతుంది...



మిగతా 3లో

# సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన టీపిసిసి కార్యదర్శి చౌదరి సుప్రభాతారావు



రామాయంపేట మేజర్ న్యూస్ : రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని సీతయ్య గుడి నుండి పోస్ట్ ఆఫీస్ వరకు సోమవారం నాడు టీపీసీసీ కార్యదర్శి సుప్రభాత్రావు సిసి రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సహకారంతో అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు మరియు టీచర్స్ కాలనీ నుండి మల్లెచెరువు రోడ్డు వరకు బీటీ రోడ్డు మరియు కమాన్ నుండి. పెద్దమ్మ ఆలయం వరకు ప్రభుత్వ ఆసుపత్రి నుండి కేసీఆర్ కాలనీ వరకు బీటీ రోడ్డు పనులు ప్రారంభం అయ్యాయని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గజవాడ నాగరాజు దేమే యాదగిరి పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లాడి వెంకటి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దోమకొండ యాదగిరి చింతల స్వామి సిద్ధ రాములు తదితరులు పాల్గొన్నారు.

# సుందరయ్య ఆశయాలను సాధిద్దాం : కార్యదర్శి బాల్ నర్సయ్య



కొండపాక మేజర్ న్యూస్.... స్వతంత్ర సమరయోధులు తెలంగాణ రైతాంగ పోరాట యోధులు కమ్యూనిస్టు ఆదర్శమూర్తి ఆయన పుచ్చలపల్లి సుందరయ్య జీవితం ఆదర్శమని ఆయన ఆశయాలను కొనసాగించాలని సిపిఎం మండల కార్యదర్శి అమ్ముల బాల నర్సయ్య అన్నారు సోమవారం మండల పరిధిలోని వెలికట్ట గ్రామంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద సుందరయ్య 40 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటాలు పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా బాల్ నరసయ్య మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య జీవితం ఎందరికి ఆదర్శమని ఆయన భూస్వామి కుటుంబంలో పుట్టి చిన్ననాటి నుండి అంటరానితనం కుల వివక్ష సహించేవారు కాదని ఆయన పేర్కొన్నారు ఆయన తల్లిదండ్రులు పెట్టిన సుందర రామ్ రెడ్డి అనే పేరును కుల సూచనగా ఉన్న పేర్లు సుందరయ్యగా మార్చుకున్న గొప్ప సామాజిక గొప్ప గుణం కలిగిన మంచి నాయకులని అన్నారు పార్లమెంటుకు సైకిల్ మీద వెళ్లిన ఒకే ఒక వ్యక్తి కామ్రేడ్ సుందరయ్య అప్పటి ప్రధాని సుందరయ్యకు సైకిల్ పెట్టుకోవడం కోసం పార్లమెంటులో పార్కింగ్ కూడా ఏర్పాటు చేశారు వందల ఎకరాల భూములను పేద ప్రజలకు పంచిన మహోన్నతమైన వ్యక్తి కామ్రేడ్ సుందరయ్య అన్నారు అలాంటి వ్యక్తిని నేటి సమాజంలో ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని ఆయన తెలిపారు నేడు దేశంలో మతోన్మాదుల కుల వ్యవస్థ ముందుకు తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తుందని దాన్ని వ్యతిరేకించవలసిన బాధ్యత సుందరయ్య చూపిన బాటలో నడవాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ సిపిఎం సభ్యులు కొమురవెల్లి కనకయ్య బెల్లమయ్య పరుశరాములు సుధాకర్ నవీన్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## మక్త లక్ష్మాపూర్ జాతర ఉత్సవాల్లో పాల్గొన్న నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి



పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : పెద్ద శంకరంపేట మండల పరిధిలోని మక్త లక్ష్మాపూర్ లో కొనసాగుతున్న మాణిక్ ప్రభు మహారాజ్ జాతర ఉత్సవాలలో సోమవారం నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.. జాతర ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన ఎడ్లబండ్ల ఊరేగింపులో ఆయన పాల్గొని ఉత్సవాలను తిలకించారు.. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయుని మధు. దానం పల్లి నారా గౌడ్.. పి దేవేందర్ ఆకుల శ్రీనివాస్ పల్లె రవి తదితరులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

# ఆత్మీయ అనురాగలతో సాగిన పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్ మండల కేంద్రమైన రాయికోడ్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2008-2009వ సంవత్సరం చదివిన పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ను ఆదివారం వీరభద్రేశ్వర ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించడం జరిగింది, ముందుగా విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు విద్యార్థిని విద్యార్థులు పూలు చల్లుతూ ఘనంగా స్వాగతం పలికారు, అనంతరం చదువుల తల్లి సరస్వతి దేవి చిత్రపటానికి పూజాకార్యక్రమాలు నిర్వహించి జ్యోతి ప్రజ్వలన చేసిన తదుపరి గత 16 సంవత్సరాల తర్వాత అందరూ ఒక్కచోట కలుసుకున్న విద్యార్థిని విద్యార్థులు ఒకరినొకరు పరిచయం చేసుకుని,విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆనందోత్సహాలతో, ఆత్మీయ అనురాగలతో చదువుకునే రోజుల్లో జరిగిన మధురస్మృతులను గుర్తుచేసుకుంటూ తమ అనుభవాలను పంచుకున్నారు, ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జగన్నాథం మాట్లాడుతూ ఒకప్పటి విద్యావ్యవస్థ, ఇప్పటి విద్యావ్యవస్థ లో చాలమార్పులు వచ్చాయి అని,అప్పుడు విద్యార్థులు చదవకపోయిన,ఏమైనా చేడు పనులు చేసిన భవిష్యత్తు లో చేడు మార్గంలో వెళ్లకుండా ఉండేందుకు ఉపాధ్యాయులు బెత్తంతో కొట్టే వాళ్ళం,విద్యార్థుల తల్లిదండ్రులు కానీ ఎవరైనా కానీ ఏమనేవారు కాదు,కానీ ఈ రోజులలో చదవకపోయిన, చేడు పనులు చేసిన కొడితే ఉపాధ్యాయులపై పోలీసులకు పిర్యాదు చేయడం,తల్లిదండ్రులు కొట్టొద్దు అని చెప్తు విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేస్తున్నారని తెలిపారు, అలాగే మరో ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతితల్లిదండ్రులు పిల్లలను చిన్నప్పటినుండే పెద్దలను,గురువులను గౌరవించడం, ఎదుటివారి దగ్గర ఎలా మెలగాలి అని నేర్పించాలని,అలాగే భక్తిభావం అలవాడేందుకు తరచు గుడికి తీసుకెళ్లాలని సూచించారు, అలాగే పిఈటి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రతిఒక్క విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించి మంచి ఉద్యోగం చేయాలని కోరుకుంటూ వారిని చదువుల పేరుతో,ర్యాంకు ల పేరుతో ఒత్తిడి పెంచొద్దని,ఉద్యోగం అని కాకుండా క్రీడా రంగం లో కానీ ఇంకా వారికి నచ్చిన రంగం ఏంటో తెలుసుకుని ప్రోత్సహించాలని సూచించారు,

అలాగే పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ తాము విద్యాబుద్ధులు నేర్పిన విద్యార్థులను చాలా సంవత్సరాల తర్వాత కలుసుకోవడం, ఉపాధ్యాయులను మార్చిపోకుండా ప్రతిఒక్కరిని ఆహ్వానించడం చాలా ఆనందంగా ఉందని మేము చదువుచెప్పిన విద్యార్థులు పెద్దవాళ్ళు అయ్యి కొంతమంది ప్రభుత్వ, ప్రైవేటు, ఉద్యోగాలు చేస్తూ,కొంతమంది బిజినెస్ చేస్తూ, పలువురు వివిధ రంగాల్లో స్థిరపడడం సంతోషంగా ఉందని తెలిపారు,

ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులందరికి శాలువలతో సన్మానించి,జ్ఞాపికలను అందించారు. ఈ యొక్క కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జగన్నాథం, నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు వెంకటేశం, సుధీర్ , నాగన్న, అనీల్, అమృత్, పిఈటి శ్రీనివాస్ గౌడ్ మరియు విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



కొండాపూర్ మేజర్ న్యూస్: తూర్పు జయప్రకాష్ రెడ్డి ఆదేశానుసారం, టీజీ ఐఐసి చైర్మన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి సారధ్యంలో కొండాపూర్ మండలంలోని పలు గ్రామాలలోని లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి నుంచి రెండు లక్షల పది వేల రూపాయలు చెక్కులను లబ్ధిదారులకు అందచేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ ఎల్లకొండ ప్రభు కొండాపూర్ ఎంపిటిసి నరసింహారెడ్డి హరిదాస్ పూర్ ఎంపిటిసి లక్ష్మీ కిషన్ నాయక్ , హరిదాస్ పూర్ మాజీ సర్పంచ్ గౌడిచెర్ల నర్సిములు గంగారం మాజీ ఉపసర్పంచ్ నర్సింలు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్ యూత్ కాంగ్రెస్ నాయకులు నగేష్ నాయక్ లు సీఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.

# ఘనంగా బండ్ల ఊరేగింపు



పెద్ద శంకరంపేట్. మేజర్ న్యూస్ : పెద్ద శంకరంపేట మండల పరిధిలోని మక్త లక్ష్మాపూర్ లో మాణిక్ ప్రభు జాతర ఉత్సవాలలో భాగంగా సోమవారం అంగరంగ వైభవంగా బండ్ల ఊరేగింపు నిర్వహించారు.. గ్రామంలోని పురవీధుల గుండా భాజా భజంత్రీలతో అందంగా అలంకరించిన ఎద్దుల బండ్లను ఊరేగింపుగా మాణిక్ ప్రభు దేవాలయం చుట్టూ ప్రదక్షణలు నిర్వహించారు.. గ్రామస్తులు ఎడ్లబండ్లను అందమైన రంగురంగుల చీరలు రవికల తో పాటు మామిడి కొమ్మలు వేపకొమ్మలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు.. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో గ్రామస్తులు పరిసర గ్రామాల ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన విత్తనాలను విక్రయించాలి

### - మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి..



రామాయంపేట మేజర్ న్యూస్: రైతులకు నాణ్యమైన విత్తనాలను విక్రయించాలనిమండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి అన్నారు. ఈ మేరకు నిజాంపేట మండల కేంద్రంలో సోమవారం రైతు వేదికలోవిత్తన డీలర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరైతులకు నాణ్యమైన విత్తనాలు మాత్రమే అమ్మాలని ఆదేశించారు. ప్రతి రైతుకు రసీదు తప్పనిసరిగా అందించాలన్నారు. దుకాణాలలో స్టాక్ బోర్డులను ఏర్పాటు చేసుకోవాలని విత్తనాలు మరియు ఎరువులు క్రయవిక్రయాల రిజిస్టర్ నమోదు చేయాలని నకిలీ విత్తనాలు అమ్మినచో చట్టపరమైన కఠినమైన చర్యలు తీసుకుంటామని విత్తనాల డీలర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో విత్తనాల డీలర్లు పాల్గొన్నారు.

# డ్రైవింగ్ సరదా.... ఓ నిండు ప్రాణం బలి

**- గ్రౌండ్లో ఆడుకుంటున్న పిల్లలపైకి దూసుకెళ్లిన కారు.. - అక్కడికక్కడే మణిధర్ వర్మ మృతి... - తీవ్ర గాయాలతో ఏకవాణి చికిత్స పొందుతుంది...**

అమీన్ పూర్ మేజర్ న్యూస్ : అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని నర్రెగూడెం శివారులోని గ్రౌండ్లో -డ్రైవింగ్ నేర్చుకోవాలని సరదాతో భార్యాభర్తలు- భర్త రవిశంకర్ తో కలసి ఆదివారం సాయంకాలం మహేశ్వరి తమ కారులో నవ్య కాలనీ నుండి గ్రౌండ్ కు చేరుకుంది. కనీసం డ్రైవింగ్ శిక్షణ కూడా లేకుండా కారు నడపడంతో - అక్కడే గ్రౌండ్లో కుటుంబంతో కలిసి ఆడుకుంటున్న చిన్నారుల పైకి ఉప్పెనల దూసుకు వచ్చి- కారు మనిధర్ వర్మ అతని సోదరి - నీ ఢీకొట్టడంతో -మనిధర్ వర్మ తీవ్ర గాయాలతో కొట్టుమిట్టాలాడుతుండగా అతని సోదరి కూడ విగత జీవులుగా గ్రౌండ్లో పడిపోయారు. స్థానికుల సహకారంతో దగ్గర్లో ఉన్న హాస్పటల్ తరలించే లోపు మనిధర్ వర్మ 10 మృతి చెందాడు, సోదరి ఏకవాణి 14 తీవ్ర గాయాలతో హాస్పటల్లో చికిత్స



పొందుతుంది. నరే గూడెం లో నివాసం ఉంటున్న శేఖర్ అతనికి ఒక కూతు-రు కుమారుడు ఉన్నారు. కుటుంబంతో కలిసి ఆదివారం సాయంకాలం నరే గూడెం శివారులోని గ్రౌండ్లో సరదాగా వాకింగ్ చేస్తుండగా ఒక్కసారిగా ఉప్పెనల దూసుకు వచ్చిన కారు ఇద్దరి చిన్నారులను ఢీకొట్టడంతో కుమారుడు మరణించగా కూతురు ఏకవాణి హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఉంది.



మృతుని తండ్రి శేఖర్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు పోలీసులు, మృతి చెందిన బాలుడు మనిధర్ వర్మ మృతదేహాన్ని పటాన్ చేరు ప్రభుత్వ ఆస్పత్రి మార్చరికి తరలించారు.

నర్రెగూడెం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి,

నరే గూడెం గ్రామస్తులు పోలీస్ స్టేషన్ ముందు ధర్నా... కుటుంబంలో పెద్ద దిక్కును కోల్పోయామంటూ మాకు న్యాయం చేయాలి అంటూ తక్షణమే వారికి శిక్ష పడేలా చూడాలని పోలీస్ స్టేషన్ ముందు ధర్నా చేపట్టారు బాధితులు,

సిఐ నరేష్ మాట్లాడుతూ... మహేశ్వరి లర్నింగ్ లైసెన్స్ తో ఉండి భర్తతో కలిసి నవ్య కాలనీ నుండి వచ్చి నర్రెగూడెం గ్రౌండ్లో తన భర్త కారు నేర్పుతున్న సమయంలో మణి వర్మ ఏకవీన ఇద్దరు ఆడుకుంటున్న సమయంలో ఇద్దరినీ కారు వెనకాల నుంచి వచ్చి ఢీకొట్టడంతో ఇద్దరినీ హాస్పిటల్ తీసుకెళ్తున్న సమయంలో మనిధర్ వర్మ మృతి చెందాడు అతని సోదరి హాస్పిటల్ చికిత్స పొందుతూ ఉన్నది. మృతునీ తండ్రి ఫిర్యాదు మేరకు వారిపై 106, 125 బిఎన్ఎస్ సెక్షన్ల కింద కేసు నమోదు చేసాం అని తెలిపారు.

# బిఆర్ఎస్ గ్రామశాఖఅధ్యక్షులు మృతి

**-సంతాపం తెలిపిన సీనియర్ నాయకుడు ఎర్రోళ్ల రవ**



కొండాపూర్ మేజర్ న్యూస్: కొండాపూర్ మండలం గంగారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ప్రేమ్ కుమార్ అకస్మాత్తుగా మృతి పట్ల బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఎర్రోళ్ల రవి సంతాపం వ్యక్తం చేశారు.

పార్టీ కార్యక్రమాల్లో యాక్టీవ్ గా పాల్గొనే వారని, వారి కుటుంబానికి అన్ని విధాలుగా పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ప్రేమ్ కుమార్ మృతి చెందడం చాలా బాధాకరమని ఎర్రోళ్ల రవి కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పారు.

# పరారీలో కుటుంబ సభ్యులు



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : సిద్దిపేట పట్టణం ఖాదరపురకు చెందిన అయిదుగురు కుటుంబ సభ్యులు ఈ నెల 17 నుండి కనిపించడం లేదు, ఆలాగే ఫోన్ లు ఇంట్లో వదిలేసి వెళ్లినారు. ఊరికి వెళ్లారు అనుకుని బంధువులు తెలిసినవారు రెండు రోజులుగా వెతికారు. బాలకృష్ణకు అప్పులు ఉన్నాయని ఆలాగే తనకి ఇచ్చే వారు ఇవ్వకపోవడంతో తను ఇచ్చే వాళ్ళకి వడ్డీ కట్టలేక ఇంట్లో నుండి వెళ్లిపోతున్నట్లు లెటర్ లెటర్ వ్రాసి వెళ్లినారని ఫిర్యాది వీరబత్తిని సంతోష్ కుమార్ తండ్రి జనార్దన్, నివాసం ఖాదర్ పుర, సిద్దిపేట వన్ టౌన్ పోలీస్ స్టేషన్కు వచ్చి సోమవారం రోజున దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించడం జరిగింది. కేసు పరిశోధనలో భాగంగా సిద్దిపేట ఏసిపి మధు, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు, హుటా హుటిన సంఘటన స్థలానికి వెళ్లి విచారణ చేపట్టడం జరిగింది. ఇంటి నుండి వెళ్లిపోయిన వారి ఆచూకీ గురించి ప్రత్యేక టీమ్స్ ఏర్పాటు అన్ని కోణాలలో పరిశోధన చేయడం జరుగుతుందని ఎసిపి మధు ఒక ప్రకటనలో తెలిపారు. వీరబత్తిని బాలకిషన్ తండ్రి జనార్దన్, వయస్సు వయసు:55 సంవత్సరాలు, కులం పద్మశాలి,వీరబత్తిని వరలక్ష్మి భర్త బాలకిషన్, వయస్సు 50 సంవత్సరాలు,వీరబత్తిని శ్రావణ్ కుమార్ తండ్రి బాలకిషన్, వయస్సు 30 సంవత్సరాలు,వీరబత్తిని కావ్య తండ్రి బాలకిషన్, వయస్సు 23 సంవత్సరాలు,వీరబత్తిని శిరీష తండ్రి బాలకిషన్, వయస్సు 20 సంవత్సరాలు ఇంటి నుండి వెళ్ళిపోయినవారిలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

# పోలీసులపై దుర్భాషలు....డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టివేత...

## -ఏడు రోజుల జైలు శిక్ష విధించిన కోర్టు..



గుమ్మడిదల మేజర్ న్యూస్ : గుమ్మడిదల మండల పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తుండగా మండలనికి చెందిన నరేందర్ గౌడ్ పోలీసు సిబ్బంది పై దుర్భాష పదజాలంతో ఇబ్బంది పెట్టి ఎవరికి చెప్తారో చెప్పుకోండి గుమ్మడిదల గ్రామం నాది అంటూ ఇష్టారాజ్యంగా పోలీసుల పై అనుచిత వాక్యాలు చేయడంతో పోలీసులు అతనిని డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించగా మద్యం సేవించి ఉండడంతో ఆరోజు కోర్టుకు హాజరు పరచగా న్యాయధిపతి అతనికి ఏడు రోజుల జైలు శిక్ష విధించారని గుమ్మడిదల ఎస్సై భరత్ భూషణ్ తెలిపారు.

ఎస్సై భరత్ భూషణ్ మాట్లాడుతూ... డ్రింక్ తాగి ఎవరు కూడా డ్రైవింగ్ చేసి ప్రమాదాల బారిన పడవద్దు- కుటుంబాలను రోడ్డు పాలు చేసి ఇబ్బందులకు గురి చేయొద్దని ఆయన అన్నారు. నిత్యం ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయి.. ఎక్కువ శాతం మద్యం తాగి వాహనాలు నడిపి ఓవర్ స్పీడు వెళ్లడంతో ఈ ప్రమాదాలు సంభవిస్తున్నవి, అని జాగ్రత్తగా ఉండి ప్రాణాలను కాపాడుకోవాలని ఆయన సూచించారు.

# బీరప్ప జాతర మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి






నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపాలిటీ పరిధిలోని చాంద్ ఖాన్ పల్లి గ్రామంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న బీరప్ప స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి సోమవారం హాజరై స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన నారాయ-ణఖేడ్ ప్రజలు ఎల్లప్పుడూ బాగుండాలని ఆ భగవంతున్ని కోరుకున్న మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్,

కురుమ సంఘం తాలూకా అధ్యక్షులు ప్రభాకర్ కురుమ, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, కౌన్సిలర్ విఠల్ మండల పార్టీ ఉపాధ్యక్షులు నర్సింలు యాదవ్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపాల్ బీసీ సంఘం తాలూకా యువత అధ్యక్షులు దత్తు కురుమ, నాయకులు విఠల్, సంతోష్ కురుమ భక్తులు, కురుమ సంఘం నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యలు లేని మండలం గా తీర్చిదిద్దుతాం

**- క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారం - ప్రజల భూ సమస్యలు తీర్చేదే భూభారతి**

**- ముగిసిన భూభారతి రెవెన్యూ సదస్సు : తహసిల్దార్ అశోక్**





కొండాపూర్ మేజర్ న్యూస్:- భూ సమస్యలు శాశ్విత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూపారతి చట్టం అమలులో భాగంగా రెవెన్యూ సదస్సులను ఈ నెల ఐదు నుండి 19 వరకు మండలంలోని గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి భూ సమస్యలు ఉన్న ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి నెల రోజుల్లో సమస్యలు పరిష్కరిస్తామని మల్కాపూర్ భూభారతి రెవెన్యూ గ్రామసభలో పాల్గొన్న తహసిల్దార్ అశోక్ తెలిపారు. కొండాపూర్ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి తొగర్ పల్లి గ్రామంలో టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి. జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి. భూభారతి రెవెన్యూ గ్రామ సదస్సులను ప్రారంభించారు. ప్రతిరోజు రెండు గ్రామాల చొప్పున 19 వరకు రెవెన్యూ గ్రామ సభలు నిర్వహించామని మొత్తం 1716 దరఖాస్తులు వచ్చాయని తహసిల్దార్ అశోక్ తెలిపారు. స్వీకరించిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలను పరిష్కరిస్తున్నామని అన్నారు. భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలన్నీ పరిష్కరించబడతాయని అన్నారు. ఎవరైనా భూ సమస్య ఉంటే దరఖాస్తు చేసుకోకుంటే మండల రెవెన్యూ కార్యాలయంలో చేసుకోవచ్చని తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు కింద మండలాన్ని ఎంపిక చేసిన మంత్రివర్యులకు జిల్లా కలెక్టర్ కు అధికారులకు. ప్రజాప్రతినిధులకు. ప్రజలకు మీడియా మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప తాసిల్దార్ మర్రి ప్రదీప్ ఆర్ ఐ రాజు రెవెన్యూ అధికారులు వివిధ శాఖల అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన

## ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం నా,ఖేడ్ మండలంలోని మొత్తం సీఎంఆర్ఎఫ్ చెక్కులు (59)161700 రూపాయలు మరియు నిజాంపేట్ మండలాలకు సంబంధించిన సీఎంఆర్ఎఫ్ చెక్కులు మొత్తం(16)481000 రూపాయల చెక్కులను పలు గ్రామాలకు సంబంధించిన సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ పేదల పట్ల వరంగ మారిందని పేద ప్రజల యొక్క





ఆసుపత్రి ఖర్చులకు కొరకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే అన్నారు అలాగే ప్రజలు ఎక్కువగా ఆరోగ్య శ్రీ పథకాన్ని వినియోగించుకోవాలని అని ఆరోగ్యశ్రీ పథకం ద్వారా 10 లక్షల వరకు ప్రభుత్వం అందిస్తుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు చిన్నచిన్న ఆరోగ్య పరిస్థితిలో ఉంటే మొదటగా ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి వైద్యం చూసుకోవాలని ఒకవేళ కానీ ఎడల ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లాలని అది కూడా ఆరోగ్యశ్రీ ద్వారా చేసుకోవాలని ఎమ్మెల్యే సంజీవరెడ్డి సూచించారు ఈ కార్యక్రమంలో వారి వెంట నారాయణఖేడ్ మండలం మరియు నిజాంపేట్ మండలాలకు సంబంధించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంతోషమే మా ప్రభుత్వ ధ్యేయం

## : ఎస్టిఎస్ డిసి నిధుల ద్వారా రైతుల పొలంలో బోరును వేయించిన ఎమ్మెల్యే







నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నగల్ గిద్ధ మండల పరిధిలోని కరస్ గుత్తి గ్రామ శివారులో మిరబాయి రావణ్ వ్యవసాయ పొలం సోమవారం ఎస్టిఎస్ డి సి నిధుల ద్వారా రైతుల పొలంలో బోరును వేయించిన ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ రైతులకు ఎల్లప్పుడు అండగా ఉండేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని రైతులు కష్టాలు తెలిసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు అనంతరం పొలం యజమాని మీరబాయి ఎమ్మెల్యే సంజీవరెడ్డి కి అడగగానే బోరును వేయించినందుకు మా సమస్యలను ఇంత త్వరగా పరిష్కరించినందుకు మిరాబాయి ఎమ్మెల్యే సంజీవరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు బోరు వేసిన గంట వ్యవధిలోనే నీరు పడడంతో మీరాబాయి కుటుంబ సభ్యులు ఆనంద వ్యక్తం చేశారు అనంతరం కరస్ గుత్తి తండలో నూతన అంగన్వాడి బిల్డింగ్ నిర్మాణనికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట గిరిజన నాయకుడు నారాయణ జాదవ్ పిఎసిఎస్ చైర్మన్ శ్రీకాంత్ మాజీ సర్పంచ్ అనిల్ పాటిల్ గంగా రెడ్డి రహీమ్, అంబ్రేష్, వ్యవసాయ అధికారులు తాండవాసులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన ట్రస్మా నాయకులు



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : తెలంగాణ ప్రైవేట్ పాఠశాలల ఫీజుల నియంత్రణ , మానిటరింగ్ కమిషన్ ముసాయిదా చట్టం అమలుపై అభిప్రాయాలు,అభ్యంతరాలు,సూచనలు తెలియజేస్తూ ట్రస్మా రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు సోమవారం రోజున జిల్లా ట్రస్మా ఆధ్వర్యంలో కలెక్టరుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్మా జిల్లా అధ్యక్షుడు నర్సరెడ్డి మాట్లాడుతూ వర్గీకరణకు సంబంధించిన స్పష్టత లేకపోవడం శోచనీయమని అన్నారు.పారదర్శకమైన,స్పష్టమైన మార్గదర్శకాలు ముసాయిదాలో చేర్చాలని కోరారు.పాఠశాల స్థాపన అభివృద్ధి కోసం తీసుకున్న లోన్లు తిరిగి చెల్లించేందుకు అవసరమైన ఫీజు వసూలుకు ముసాయిదా సదుపాయం లేకపోవడం బాధాకరమని అన్నారు. ఫీజుకు సంబంధించిన సదుపాయం కల్పించాలని అభ్యర్థించారు.ప్రతి సంవత్సరం డిఎఫ్ఆర్ఓ నుండి ఫీజు ఆమోదం తీసుకోవాలన్న నిబంధన దాదాపు 12000 వేల పాఠశాలల దృష్ట్యా అసాధ్యమైన ప్రమాణ పత్ర భారాన్ని కలిగిస్తుందని ట్రస్మా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుభాష్ అన్నారు.అందులో 90% బడ్జెట్ పాఠశాలలే ఉంటాయని అన్నారు.డిఎఫ్ఆర్ఓ ఫీజుల ఆమోదానికి తగిన కాలపరిమితులు పాటించాల్సిన నిబంధనను చేర్చాలని కోరారు.ప్రతి బడ్జెట్ ప్రైవేట్ పాఠశాలకు వెబ్సైట్ నిర్వహణ తప్పనిసరి ఉండాలన్న నిబంధన చిన్న పాఠశాలల్లో సాధ్యపడదని అన్నారు. క్యాష్ ద్వారా ఫీజు వసూలును పూర్తిగా నిషేధించడం అసౌకర్యంగా మారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజేందర్, ట్రస్మా రాష్ట్ర సహాయ కార్యదర్శి యాదగిరి , ఈ సి మెంబర్ అంజయ్య, ట్రస్మా జిల్లా ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి, ట్రస్మా నాయకులు నారాయణ రెడ్డి, శైలేందర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో సాధారణ సమావేశం






గజ్వేల్ మేజర్ న్యూస్ : గజ్వేల్ లో సోమవారం లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ గోలి సంతోష్, లయన్ దుర్గా ప్రసాద్, లయన్ రాంఫనిధర్ రావు,లయన్ పరమేశ్వర చారి మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని,సేవకు ప్రతిరూపం లయన్స్ క్లబ్ అని, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ, లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ 11 వ జనరల్ బాడీ మీటింగ్ హాజరైన లయన్స్ క్లబ్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు,ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు మల్లేశం గౌడ్, లయన్ నంగునూరి సత్యనారాయణ,లయన్ నేతి శ్రీనివాస్,లయన్ దొంతుల సత్యనారాయణ,లయన్ గుడాల రాధాకృష్ణ,లయన్ డాక్టర్ కుమారస్వామి, లయన్ సంతోష్,లయన్ ఎల్లం రాజు, టీచర్ సంతోష్, లయన్స్ క్లబ్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయ శిక్షణ శిబిరం



మద్దూర్/మేజర్ న్యూస్ : మద్దూరు మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో మద్దూర్ దూల్మిట్ట మండలాల ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయ శిక్షణ శిబిరం నిర్వహించనున్నట్లు మద్దూరు దూల్మిట్ట మండలాల విద్యాశాఖ అధికారులు వరదరాజు మీనాంజనేయులు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 20వ తేదీ నుండి 24వ తేదీ వరకు 4 రోజుల పాటు ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. త్వరలో పాఠశాలలు ప్రారంభం కానున్న సందర్భంగా ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.

# విద్యుత్ షాక్ తగిలి యువకునికి గాయాలు

రేగోడు మేజర్ న్యూస్:విద్యుత్ షాక్ తగిలీ యువకునికి గాయాలైన సంఘటన



మండల కేంద్రంమైన రేగోడు లో సోమవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం విద్యుత్ తీగలకు జేసీబి తగిలింది. విద్యుత్ షాక్ తో నారాయణఖేడ్ గ్రామానికి చెందిన జేసీబీ డ్రైవర్ రిజ్వాన్ లారీలో పడిపోయాడు. గాయాలపాలైన రిజ్వాన్ ను చికిత్స నిమిత్తం 108 వాహనంలో నారాయణఖేడ్ ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించడం జరిగిందని స్థానికులు పేర్కొన్నారు.

# మున్సిపల్ కార్యాలయం సాక్షిగా అక్రమ వెంచర్

**- అమీన్ పూర్ మున్సిపల్ కార్యాలయం సాక్షిగా అక్రమ వెంచర్ నిర్మాణాన్ని సాగిస్తూ ఈ అక్రమ దందాకు తమ వంతు సహకారం అందిస్తున్నట్లు ఆ ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు..**

**- రెండు ఎకరాల పైచిలుకు భూమిని 120,180, 200 గజాల ప్లాట్లుగా విభజించి విక్రయాలు జరపడంతో కోట్లల్లో చేతులు మారిపోతున్నాయి అని బహిరంగగానే చర్చించుకుంటున్నారు..**

**- రోడ్లు, విద్యుత్ స్తంభాలు వేసి కొనుగోలుదారులను బురిడీ కొట్టిస్తున్నారు..**

**- కోర్టు పరిధిలో ఉన్న 1064 సర్వే నంబర్.. - కూత వేటు దూరంలో మండల రెవెన్యూ కార్యాలయం & మున్సిపల్ కార్యాలయం... చర్యలు మాత్రం శూన్యం అధికారులంతా గప్చుప్..**

అమీన్ పూర్ మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా పటాన్ చేరు నియోజకవర్గం అమీన్ పూర్ మున్సిపల్ కార్యాలయం సాక్షిగా కొందరు రియాల్టర్లు అక్రమ దందా సాగిస్తున్నారు. సర్వే నంబర్ 1064 కోర్టు పరిధిలో ఉన్న భూములు ఫస్ట్ లేఔట్లు అయిన ప్లాట్లను- మళ్లీ లేఅవుట్లుగా మార్చి ప్లాట్లు విక్రయాలు జరుపుతున్నారు. నారాయణరావు లేఔట్ లో ఉన్న భూమి కోర్టు ఆధీనంలో ఉండగా నిర్మాణాలు జరుగుతున్న గాని అధికారులంతా గప్చుప్. ఉండడంతో నిర్మాణాల జోరు కొనసాగుతూనే ఉంది. కన్జర్వేషన్ జోన్ -హెచ్ఎండిఏ పర్మిషన్ లేదు అయినా హెచ్ఎండిఏ అధికారులు ఎక్కడ ? చర్యలు ఏ - మాత్రం తీసుకున్నారు అని ముక్కున వేలేసుకుంటున్నారు గ్రామస్తులు. 1064



సర్వే నంబర్ లో 48 ప్లాట్లు చేసి 50 నుంచి 60 వేలకు గజం చొప్పున విక్రయాలు జరుపుతున్నారు. మున్సిపల్ కార్యాలయానికి భారీగా గండి



అధికారులు ఏమాత్రం చర్యలు తీసుకుంటారు వేచి చూద్దాం.

బిల్డర్లుగా అవతారమెత్తి....

అక్రమ దందా చాల దాన్నట్లు ఈ రియల్ మాఫియా బిల్డర్లు గా అవతారమెత్తి అక్రమ వెంచర్లు వేసి ప్రస్తుతానికి ఏ పర్మిషన్ లేకున్నా కోర్టు పరిధిలో ఉన్న భూములను కూడా సైతం లెక్కచేయకుండా నిర్మాణాలు చేపడుతున్నారు..

స్థానికుల వివరణ కోరగా... అప్పట్లో నారాయణరావు భూములన్ని కోర్టు పరిధిలో ఉన్నాయి. ఆ భూములు అప్పట్లోనే ప్లాట్లుగా విభజించి లేఅవుట్లు వేశారు. ఇప్పుడు మళ్లీ బిల్డర్లుగా అవుతారమెత్తి లేఔట్లను మళ్లీ ప్లాట్లు చేసి అడ్డగోలుగా దోచుకుంటున్నారు..

ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని అమీన్ పూర్ ప్రజలు కోరుకుంటున్నారు.

## గూడూర్ పంప్ హౌస్ లో 75 హెచ్ పి మోటార్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నగల్ గిద్ద మండల పరిధిలోని గూడుర్ పంప్ హౌస్ లో 75 హెచ్ పి మోటార్ ను సోమవారం ప్రారంభించి మరియు పాడైన 2 మోటార్లను రిపేర్ చేయకుండా వాటిని పక్కన పెట్టీ ఉన్న విషయం గమనించి ఆ రెండు మోటార్లను వెంటనే బాగు చేసి వాటిని వినియోగంలోకి తీసుకురావాలని అధికారులకు చెప్పిన ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి మాజీ ఎమ్మెల్యే గాని బిఆర్ఎస్ నాయకులు గానీ ఏ ఒక్కరోజు కూడా పంప్ హౌస్ వద్దకు వచ్చి మోటార్లను గాని పంప్ హౌస్ గాని సందర్శించి రోజులు లేవని కేవలం కమిషన్ల కోసం





తక్కువ ధర మోటార్లను తెచ్చి ఆ మోటర్లు ఇప్పుడు పనిచేయడం లేదని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు కానీ మా ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత ప్రజలకు తాగునీరు ఇబ్బంది ఉండని ఎక్కడైతే ఇబ్బందిగా ఉందో వెంటనే అధికారులకు తెలిసిన మరుక్షణమే అక్కడికి వెళ్లి నీటి సమస్యను పరిష్కారం చేస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు పంప్ హౌస్ లో రెండు మోటర్లు పాడై వీరి వీర్యంగా పడి ఉన్న మోటార్లను వెంటనే వాటిని రిపేర్ చేయించి వాటిని అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో వారి వెంట పిఏసిఎస్ చైర్మన్ శ్రీకాంత్ పంపు హౌస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**- పెద్ద శంకరంపేటలో కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి**

పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు.. సోమవారం పెద్ద శంకరంపేట లోని తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన 53 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాది ముబారక్.. 25 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే సంజీవరెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు.. అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఆయన అన్నారు.. ఈ కార్యక్రమంలో పేట తాసిల్దార్ శ్రీనివాస్.. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాయిని మధు.. నాయకులు నారా గౌడ్.. ఆర్ ఎన్ సంతోష్ కుమార్ సుభాష్ గౌడ్ కుంట్ల రాములు విట్టల్ దేవేందర్ రవీందర్ ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు...



## ఫిర్యాదులను సత్వరంగా పరిష్కరించాలి

**: జిల్లా కలెక్టర్....మను చౌదరి**



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులు సత్వరంగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తమ సమస్యల జిల్లా అదనపు కలెక్టర్లు గరిమా అగ్రవాల్, అబ్దుల్ హమీద్ లతో కలిసి జిల్లా కలెక్టర్ వినతులను స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో ప్రజావాణి కార్యక్రమానికి వచ్చేసి అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో పరిష్కారం కోసం వచ్చేసిన ప్రజల నుండి మొత్తం 69 దరఖాస్తులు తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగ రాజమ్మ, డిఆర్డిఎ పిడి జయదేవ్ ఆర్యా మరియు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి ఉపాధ్యాయులకు శిక్షణ




కుకునూరుపల్లి,మేజర్ న్యూస్ : ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలలో ఎస్ జి టి లుగా పనిచేస్తున్న ఉపాధ్యాయులందరికీ మంగళవారం నుంచి ఐదు రోజులపాటు శిక్షణ కార్యక్రమాలు జరుగుతాయని కుకునూరుపల్లి మండల ఎంఈఓ బచ్చలి సత్తయ్య తెలిపారు. సోమవారం కుకునూరుపల్లి మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో శిక్షణను అందించే ఎమ్మార్పీలతో ముందస్తు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంఆర్పిలకు పలు సూచనలు చేశారు. ప్రతి ఉపాధ్యాయుడు శిక్షణలో పాల్గొనాలని ఉదయం 9 గంటల నుంచి 5 గంటల వరకు శిక్షణ ఉంటుందన్నారు. ఆన్లైన్ హాజరు ఉంటుందని సర్టిఫికెట్ సైతం ఆన్లైన్ లోనే వస్తుందని పేర్కొన్నాడు. బోధనలో నూతన అంశాలను నేర్చుకోవడం కోసం ప్రభుత్వం శిక్షణ కార్యక్రమాలను చేపట్టిందని తెలిపాడు. డిఆర్పి శ్రీనివాస్ రెడ్డి,lఎంఆర్పి లు సత్య కృష్ణ,అశోక్, శ్రీనివాస్,రామచంద్రం, వెంకటరమణ,రాంప్రసాద్ తదితరులు ఉన్నారు.

## పట్టణ వ్యాపారస్థులకు ముఖ్య సమాచారం

**: దుబ్బాక మున్సిపల్ కమిషనర్ మట్ట శ్రీనివాస్ రెడ్డి**



దుబ్బాక మేజర్ న్యూస్: దుబ్బాక మున్సిపల్ కార్యాలయం నుండి ట్రేడ్ లైసెన్స్ కట్టమని డబ్బులు ఫోన్ పే గూగుల్ పే చేయమని వస్తున్న సమాచారాన్ని నమవద్దని దుబ్బాక మున్సిపల్ కమిషనర్ మట్ట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సైబర్ నేరగాళ్ళు డబ్బుల కోసం తెలియని నెంబర్ ల నుండి వ్యాపారస్థులకు ట్రేడ్ లైసెన్స్ రెన్యూవల్ చేయమని ఫోన్ కాల్స్ చేస్తున్నట్లు మాకు సమాచారం వచ్చిందన్నారు. ప్రజలు వ్యాపారస్థులు ఎవరు ఎలాంటి ఫోన్ పే గూగుల్ పే లను ఎట్టి పరిస్థితుల్లో చేయకండని అన్నారు. ట్రేడ్ లైసెన్స్ డబ్బులు మున్సిపల్ కార్యాలయంలో మాత్రమే చెల్లించ గలరని కోరారు. ఫ్రైడ్ కాల్స్ నమ్మి మోసపోవద్దని తెలియజేశారు.

# ఘనంగా మడేలేశ్వర శీతల దేవి కళ్యాణ మహోత్సవానికి

## హాజరైన కంఠారెడ్డి తిరుపతిరెడ్డి

రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలో సోమవారం శ్రీ మడేలేశ్వర శీతల దేవి కళ్యాణ మహోత్సవాన్ని రజక కులస్తులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నియోజకవర్గ ఇన్చార్జి కంఠ రెడ్డి తిరుపతిరెడ్డి హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రజక కులస్తుల కులదేవత అయినటువంటి శ్రీమడేశ్వర శీతల దేవి కళ్యాణ మహోత్సవంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. అనంతరం రజక కులస్తులు ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పురోహితులువేలేటి లక్ష్మణ శాస్త్రి, సొసైటీ చైర్మన్ బాపురెడ్డి, మాజీ ఎంపీటీసీ బాల్రెడ్డి, చింతల స్వామి, వెంకటస్వామి,కో ఆప్షన్ గౌస్,చల్మేటి నాగరాజు, రాములు గౌడ్,మావురం రాజు,మాజీ సర్పంచ్



సంగుస్వామి,నారా గౌడ్,లక్ష్మీనర్సింలు,వెంకటేశం, తాడెం మల్లేశం,నగేష్,రజక కులస్తులు బూరుగుపల్లి నవీన్, మామిడాల రాజు, బూరుగుపల్లి రామచంద్రం, ఆప్కారి తిరుమలయ్య, లింగం,రాజు, బూరుగుపల్లి బాబు ఎమ్మార్వో, బాలకృష్ణ రమేష్, లక్ష్మణ్,బాబు,బాలయ్య,పరశురాములు,రాజయ్య,సత్తయ్య,తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన సమ్మర్ క్యాంపు

## : మండల విద్యాధికారి యాదగిరి

రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో నేటితో వేసవి శిక్షణా శిబిరాలు ముగిసాయని మండల విద్యాధికారి సాంగని యాదగిరి అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యార్థులు వేసవి సెలవులలో సెల్ ఫోన్ టీవీ లకు దూరంగా ఉండడానికి యోగా, చిత్రలేఖనం,ఆటలు నృత్యాలు,సాంప్రదాయము క్రమశిక్షణ,అనుశాసనం అలవాటు పడడానికి ఉపయోగపడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఆర్పి రాజు,రోజా,ప్రణయ్, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీచైతన్య పాఠశాల పై కలెక్టర్ కు పిర్యాదు చేసిన AISF నాయకులు




చేర్యాల మేజర్ న్యూస్ : కార్పొరేట్ శ్రీ చైతన్య యాజమాన్యంపై చర్యలు తీసుకొని చేర్యాలలో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకున్నా నడుస్తున్న పాఠశాలను వెంటనే మూసివేయాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి గారికి అఖిల భారత విద్యార్థి సమాఖ్య AISF నాయకుల ఫిర్యాదు.

చేర్యాల: ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా దాదాపు రెండు సంవత్సరాల నుండి యదేచ్ఛగా పేద మధ్యతరగతి విద్యార్థుల నుండి లక్షల రూపాయల ఫీజును వసూలు చేస్తూ శ్రీ చైతన్య కార్పొరేట్ పాఠశాల చేర్యాలలో నడుస్తుంటే కనీసం విద్యాశాఖ అధికారులు రెండు సంవత్సరాల నుండి ఎలాంటి చర్యలు తీసుకోలేదని సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి గారికి అఖిల భారత విద్యార్థి సమాఖ్య ( AISF )నాయకులు పిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామగల్ల నరేష్ మాట్లాడుతూ. గత రెండు సంవత్సరాల నుండి చేర్యాల ప్రాంతంలో శ్రీ చైతన్య కార్పొరేట్ పాఠశాల యదేచ్ఛగా నడుస్తుంటే విద్యాశాఖ అధికారులు పట్టించుకుపోగా ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసిన పట్టించుకోవడంలేదని స్థానిక ఎంఈఓ అదే విధంగా జిల్లా విద్యాశాఖ అధికారి డీఈవో చైతన్య పాఠశాల యాజమాన్యానికి వత్తాసు పలుకుతున్నారని యదేచ్ఛగా గతంలో మూసివేసిన పాఠశాల పేరు మీద పాఠశాల నడిపిస్తుంటే విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరైన పద్ధతి కాదని అదేవిధంగా మొన్నటి పదవ తరగతి పరీక్షలకు శ్రీ చైతన్య కార్పొరేట్ పాఠశాల, విద్యార్థులను శుభోదయం పాఠశాల పేరు మీద హాల్ టికెట్లు జారీ చేసి బోర్డ్ ఎగ్జాంకు పంపించిందని ఇదంతా విద్యాశాఖ అధికారుల కనుసన్నల్లోనే నడుస్తుందని ఏ లాంటి అనుమతులు లేకున్నా కార్పొరేట్ పాఠశాలకు వత్తాసు పలుకుతున్న విద్యాశాఖ అధికారులపై అదేవిధంగా పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ మను చౌదరి గారికి ఏఐఎస్ఎఫ్ గా ఫిర్యాదు చేశామని తెలియజేశారు వెంటనే ఈ సంవత్సరం జూన్ అకాడమీ ప్రారంభంలోపు ఈ పాఠశాలను మూసివేసి అందులో చదువుతున్న విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలకు బదిలీ చేయాలని వారు కలెక్టర్ ను కోరారు ఈ సందర్భంగా కలెక్టర్ గారు స్పందిస్తూ దానిపై పూర్తి విచారణ జరిపించి పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకొని శ్రీ చైతన్య పాఠశాలను మూసివేస్తామని హామీ ఇచ్చారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ చేర్యాల మండల కార్యదర్శి ఎస్కె యాసిన్ జిల్లా నాయకులు గిరిక అభినయ్ తదితరులు ఉన్నారు.

## దానంపల్లి గ్రామాన్ని సందర్శించిన ఎస్ఐ నిరేష్, ప్రొబిషనరీ ఎస్ఐ సమత



చేర్యాల మేజర్ న్యూస్ : మండల పరిధిలోని దానంపల్లి గ్రామాన్ని సోమవారం రోజున ఎస్ఐ నిరేష్, ప్రొబిషనరీ ఎస్ఐ సమత సందర్శించారు. గ్రామ ప్రజలకు యువకులకు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు సైబర్ నేరాలు, మరియు సామాజిక రుక్మతల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రంక్ అండ్ డ్రైవ్,సీటు బెల్టు వాడకం ,హెల్మెట్ వాడకం,అతివేగం, రాంగ్ సైడ్ డ్రైవింగ్ , సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయవద్దు, త్రిబుల్ రైడింగ్ ,మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమని, వాహనం నడిపేటప్పుడు వాహనకు సంబంధించిన డాక్యుమెంట్స్ డ్రైవింగ్ లైసెన్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా బ్యాంకు నుండి గాని ఇతర సంస్థల నుండి గాని ఫోన్ చేసి వివరాలు అడుగుతే చెప్పవద్దని తెలిపారు, ముఖ్యంగా అకౌంట్ నెంబర్ ఆధార్ కార్డు నెంబర్ పాన్ నెంబర్ గుర్తుతెలియని వ్యక్తులకు చెప్పవద్దని సూచించారు. మానవ తప్పిదం వల్లే సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని తెలిపారు, గుర్తుతెలియని వ్యక్తులు వాట్సప్ కు ఏవైనా లింకులు పంపిస్తే ఆ లింకులు ఓపెన్ చేసి వివరాలు పంపించవద్దని సూచించారు. అప్రమత్తంగా ఉంటే సైబర్ నేరాలను అరికట్టడం చాలా సులభమవుతుందని అవగాహన కల్పించారు.

# నూతన దంపతులకు

## మాజీ ఎమ్మెల్యే ఆశీస్సులు



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలోని సిరూర్ గ్రామ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు షాపూరం అశోక్ గారి సహోదరుడు అయినా షాపూరం రవికుమార్ రజిత వివాహము ఆదివారం నాడు మండలంలోని నల్లంపల్లి ఎక్స్ రోడ్ ఎస్ ఎస్ పటేల్ ఫంక్షనల్ లో వివాహము రంగ రంగ వైభవంగా జరిగింది ఈయొక్క కార్యక్రమానికి అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు ఈ యొక్క కార్యక్రమంలో అందోల్ మాజీ ఎమ్మెల్యే ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, డిక్కీ వైస్ చైర్మన్ చంటి రాహుల్ కిరణ్, మునిపల్లి మండల మాజీ జెడ్పిటిసి పైతర సాయికుమార్, రాయికోడ్ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చేవెళ్ల విట్టల్, వరం మాజీ వైస్ చైర్మన్ తుకారాం, వీరభద్ర ఆలయ కమిటీ మాజీ చైర్మన్ సంగమేశ్వర్ పాటిల్, ప్రధాన కార్యదర్శి శంకర్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మహబూబ్ పటేల్, నాజీం పటేల్, కిష్టారెడ్డి , అంజి యూత్ అధ్యక్షుడు, అంజయ్య, రహీం, మరియు బందు మిత్రులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## 30 కింటాల నకిలీవరి విత్తనాలు స్వాధీనం..

### : ఏవో సోమలింగారెడ్డి



రామాయంపేట మేజర్ న్యూస్: నిజాంపేట మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో గుర్తు తెలియని ప్రదేశంలో ఉంచిన 30 క్వింటాళ్ల వరి విత్తనాలను స్వాధీన పరుచుకున్నామని మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి అన్నారు. నిజాంబాద్ జిల్లా ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామానికి చెందిన రెయిన్ బో అగ్రిగెట్ సీడ్స్ కు సంబంధించి మోహన్ అనే డీలర్ పై చట్టపరమైనచర్యలకు సిఫారసు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మురళి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని

## ప్రభుత్వం ఆదుకోవాలి



రామయంపేట మేజర్ న్యూస్: నిజాంపేట మండల పరిధిలోని నందిగామ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బ్రహ్మచారి యొక్క ఇల్లు 765 డిజీ రోడ్డు పనులలో భాగంగా షెడ్డుతో పాటు అతని నివసించే ఇల్లు తొలగించడం జరిగిందని బాధితుడు ఆవేదన చెందుతున్నాడు. గత సంవత్సరం రేకుల షెడ్డు తొలగించారని ఇప్పుడు మేము నివసించే రూమును కోల్పోయామన్నారు. ఇకనైనా స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, చొరవతో ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందించేలా చూడాలని బాధితుడు వేడుకుంటున్నాడు.

# వరి ధాన్యం కొనడంలో ప్రభుత్వం విఫలం

**- గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి - మార్కెట్ యార్డులో వరి ధాన్యాన్ని పరిశీలన - మార్కెట్ లో, రోడ్ల వెంబడి ఎక్కడ చూసినా వరి ధాన్యమే**

**- సన్న వడ్లకు వెంటనే బోనస్ ఇవ్వాలి**



గజ్వేల్ మేజర్ న్యూస్ : గజ్వేల్ నియోజకవర్గం లో రోడ్ల వెంబడి కొన్ని వేల క్వింటాళ్ల వరి ధాన్యం రోడ్లమీద ఉందని కాంగ్రెస్ ప్రభుత్వం వరి ధాన్యం కొనడంలో విఫలమైందని గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి తెలిపారు. సిద్ధిపేట జిల్లా గజ్వేల్ లోని మార్కెట్ యార్డులో వరి ధాన్యాన్ని పరిశీలించిన వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. మార్కెట్ యార్డులలో రోడ్ల వెంబడి ఎక్కడ చూసినా వరి ధాన్యమే కనిపిస్తుందని కనీసం కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకుండా వరి ధాన్యాన్ని కొనడంలోను లారీలను, బార్దాన్ను సమకూర్చడంలో విఫలమైందని మండిపడ్డారు. అకాల వర్షాలతో వరి ధాన్యం కొన్ని చోట్ల తడిసిపోవడం వలన రైతులు లబోదిబోమంటున్నరు అని చెప్పారు. వరి ధాన్యం మ్యాచూర్ వచ్చి కొనే పరిస్థితిలో ఉన్న కానీ ప్రభుత్వం బార్ధండ్లు, లారీలు లేవని వారి ధాన్యం కొనకుండా దళారులకు అమ్ముకునే విధంగా వెసులుబాటును కల్పిస్తుందని తెలిపారు. దళారులు రైతుల యొక్క నడ్డిని విడుస్తూ కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని కూడా కొంటున్నామని చెప్పడం విడ్డూరం మళ్లీ విత్తనాలు వేసుకునే సీజన్ వచ్చినా కానీ ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదని తెలిపారు. రోడ్లమీద వరి ధాన్యం ఉండడంతో అక్కడక్కడ బైక్ ఆక్సిడెంట్ ల వలన చనిపోతున్నారని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా రైతుల పట్ల దయ చూపి తొందరగా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. సన్న వడ్లకు వెంటనే బోనస్ ఇవ్వాలని రైతులు పెట్టిన ధాన్యానికి వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాలని జమ చేయడంలో జాప్యం చేయకూడదని కాంగ్రెస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గుంటుకు రాజు, మరికంటి కనకయ్య, మల్లేశం, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# మద్దూర్ లో ఉచిత కంటి వైద్య శిబిరం




మద్దూర్/మేజర్ న్యూస్ :మద్దూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో శంకర కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర హాస్పిటల్ వైద్యులు మద్దూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ రజిత మాట్లాడుతూ ఈ వైద్య శిబిరంలో 202 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వారు తెలిపారు. ఇందులో 46 మందికి ఆపరేషన్ వైద్య చికిత్సలు అవసరమున్నట్లు గా గుర్తించినట్లు తెలిపారు. ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్న మండల ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శంకర ఆసుపత్రి వైద్యులు మద్దూర్ లద్నూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాగలింగేశ్వర స్వామి ద్వితీయ వార్షికోత్సవం కన్నుల పండుగ పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్ దంపతులు

అమీన్ పూర్ మేజర్ న్యూస్ : అమీన్ పూర్ పట్టణ పరిధిలోని శ్రీ దుర్గా భవాని మాత సహిత శ్రీ నాగ లింగేశ్వర స్వామి దేవాలయంలో ద్వితీయ వార్షికోత్సవ మహెూత్సవం కన్నుల పండుగ జరిగింది.వార్షికోత్సవంలో పాల్గొన్న మాజీ





మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి దంపతులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ... నాగలింగేశ్వర స్వామి వార్షికోత్సవం సందర్భంగా పట్టణ పరిధిలోని ప్రతి కాలనీకి చెందిన ప్రజలు భక్తులు మహిళ మణులు వార్షికోత్సవంలో పాల్గొనీ తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. పాండురంగారెడ్డి కుటుంబ సభ్యులు రాగి కలశంలో తో రకరకాల నైవేద్యాలు స్వామివారికి పెట్టారు. నియోజకవర్గ ప్రజలపై చల్లని దీవెనలు ఉండాలని స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కొల్లూరి గోపాల్, తలారి రాములు, శేఖర్, కొల్లూరి యాదగిరి, దాసు యాదవ్, ప్రభాకర్ రెడ్డి ,మహాదేవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక పరిమళాలు విరజిమ్ముతున్న " వర్గల్ క్షేత్రాలు "

**- ఎంపీలు ఈటల రాజేందర్, మాధవనేని రఘునందన్ రావు**

**- శ్రీ విద్యాధరి క్షేత్రంతో 30 ఏళ్లుగా అనుబంధం**

**- జ్ఞానవంతులుగా తీర్చిదిద్దుతున్న శ్రీ విద్యాధరి అమ్మవారు**

**- ఘన చరిత్ర కలిగిన శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం**





గజ్వేల్ మేజర్ న్యూస్ : వర్గల్ క్షేత్రాలు ఆధ్యాత్మిక పరిమళాలు విరజిమ్ముతున్నట్లు ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు. సోమవారం సిద్ధిపేట జిల్లా వర్గల్ మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం, శ్రీ విద్యాధరి క్షేత్రాలను ఎంపీ రఘునందన్ రావు, జిల్లా బిజెపి అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్ తో కలిసి దర్శించుకోవడంతోపాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పురాతన శ్రీ వేణుగోపాల స్వామి క్షేత్ర బ్రహ్మోత్సవాల్లో పాల్గొనడం పూర్వజన్మ సుకృతమని స్పష్టం చేశారు. అయితే 800 ఏండ్ల ఘన చరిత్ర కలిగిన ఈ ఆలయం చారిత్రాత్మక చిహ్నంగా నిలుస్తుందని తెలిపారు. భక్తులు, దాత టేకులపల్లి రాంరెడ్డి కృషి, సహకారంతో పూర్వవైభవం సంతరించుకోవడం హర్షదాయకమని అన్నారు. ఎంతో మహత్యం కలిగిన పుణ్యక్షేత్రాలకు వర్గల్ కొలువుదీరిందని చెప్పారు. అలాగే వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్రంతో 30 ఏళ్లుగా తనకు ఎంతో అనుబంధం ఉందని, శంభుగిరి కొండలపై కొలువుదీరిన శ్రీ విద్యాధరి అమ్మవారు లక్షలాదిమంది భక్తుల కొంగుబంగారంగా నిలుస్తోందని పేర్కొన్నారు. బాసర పుణ్యక్షేత్రం తరహాలో రూపుదిద్దుకుంటున్న ఈ క్షేత్రం లక్షలాది మంది చిన్నారులకు జ్ఞానాన్ని ప్రసాదిస్తూ, అక్షరాలు నేర్పిస్తూ గొప్పగా విలసిల్లాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా చిన్నారులకు ఓనమాలు నేర్పిస్తూ జ్ఞానవంతులుగా తీర్చిదిద్ది చక్కటి విద్యను ప్రసాదిస్తున్న శ్రీ విద్యాధరి ఆలయం అనతికాలంలోనే గొప్ప పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధికెక్కిందని చెప్పారు. లక్షలాదిమంది భక్తుల కొంగుబంగారంగా విలసిల్లుతున్న ఈ ఆలయం తెలంగాణ జిల్లాల్లో సుప్రసిద్ధ కోవెలగా నిలుస్తుండడంలో బ్రహ్మశ్రీ, చంద్రశేఖర శర్మ సిద్ధాంతి కృషి వెలకట్టలేనిదని వివరించారు. కాగా మొదటగా ఎంపీలు ఈటల రాజేందర్, రఘునందన్ రావులకు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలకడంతో పాటు శేష వస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# కమ్యూనిస్టు నాయకుడు స్వాతంత్రసమరయోధుడు

## : పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి




దుబ్బాక మేజర్ న్యూస్: కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా సోమవారం రోజున దుబ్బాక మండ కేంద్రంలో సి పి ఎం పార్టీ కార్యాలయంలో సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.అనంతరం సి పి ఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.భాస్కర్ మాట్లాడుతూ సుందరయ్య భారతదేశంలో కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారనీ తెలిపారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భూస్వామ్య వ్యతిరేక ఉద్యమానికి నాయకత్వం వహింవారని వెట్టి చాకిరి నిర్మూలన దున్నేవాడికే భూమి అనే నినాదాలతో ప్రజల హక్కుల కోసం పోరాడిన మహనీయుడని కొనియాడారు.ఆయన నిస్వార్థ సేవ నిరాడంబర జీవితం ప్రజల కోసం చేసిన త్యాగం ఈ రోజు మనకు స్ఫూర్తినిస్తుందన్నారు. సుందరయ్య పార్లమెంటు సభ్యుడిగా ఆంధ్రప్రదేశ్ శాసనసభ ప్రతిపక్ష నాయకుడిగా సేవలందించారని ఆయన సాధారణ జీవనశైలితో సైకిల్పై పార్లమెంటుకు వెళ్లే విధానం ద్వారా ప్రజలతో అనుబంధాన్ని చూపించారన్నారు.ఆయన జీవితాన్ని ఆశయాలను స్మరించుకుంటూ నేటి తరానికి సుందరయ్య ఆదర్శమన్నారు.సమాజంలో వివక్ష లేని సమానత్వం సామాజిక న్యాయం సమసమాజ నిర్మాణం కోసం ఆయన చేసిన పోరాటం ఈ రోజు ప్రేరణగా నిలుస్తోందని తెలిపారు. సుందరయ్య ఆదర్శాలను ఈరోజు మనందరం ఆచరించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ప్రస్తుతం దేశంలో కొనసాగుతున్న మతోన్మాద కార్పొరేట్ రాజకీయాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించాలని రోజురోజు పెరుగుతున్న కుల అసమానతలకు వ్యతిరేకంగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఆనాడ సుందరయ్య ఆశించిన సమసమాజ నిర్మాణానికి వ్యతిరేకంగా ఈరోజు దేశంలో అధికారంలో ఉన్న పాలకులు దేశ సంపదను దోపిడీ చేస్తూ కార్పోరేట్ గుత్తాధిపతులకు ధారా దత్తం చేస్తున్నారని విమర్శించారు. వీటన్నిటికీ వ్యతిరేకంగా పోరాడి సమసమాజ నిర్మాణం కోసం ప్రజలందరు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ పోరాటాలే సుందరయ్య కు మనం అందించిన నిజమైన నివాళులు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి నవీన దుబ్బాక పట్టణ కార్యదర్శి కొంపల్లి భాస్కర్ సీపీఎం పార్టీ నాయకులు ఎం డి సాజిద్ లక్ష్మీనారాయణ మహేష్ ప్రశాంత్ లక్ష్మీనర్సయ్య కృష్ణాహరి ఎల్లం మల్లేశం చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# సామజ సేవలో 25 ఏండ్లు పూర్తి చేసుకున్న సిద్దిపేట వాసవి క్లబ్



సిద్దిపేట:మేజర్ న్యూస్: సిద్దిపేట వాసవి క్లబ్ ఏర్పడి 25 సంవత్సరాలు పూ-ర్తయిన సందర్భంగా ఆదివారం సాయంత్రం యాదగిరిగుట్ట ఆర్యవైశ్య సత్రంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో సిల్వర్ జూబ్లీ క్లబ్స్ 25 సంవత్సరాలు నిండిన క్లబ్స్ యొక్క పూర్వ అధ్యక్షులను,ప్రస్తుత అధ్యక్షులను వాసవి క్లబ్ ఇంటర్ నేషనల్ అధ్యక్షులు ఇరుకుల రామకృష్ణ,ఇంటర్ నేషనల్ సెక్రెటరీ గార్లపాటి శ్రీనివాసులు,కోశాధికారి సుజాత రమేష్ లు ఘనంగా సత్కరించారు.సన్మాన గ్రహీతల్లో గంప శ్రీనివాస్,కొర్తివాడ రాజేందర్,కొండ అంజయ్య,గంప కృష్ణమూర్తి,గంధసిరి శ్రీనివాస్,జైన సత్యం,లింగ శ్రీనివాస్,తడకమడ్ల శంకరయ్య,ఇంగు అమర్నాథ్,నేతి వేణు కుమార్,మా%శీ%కాల నవీన్ కుమార్, పుల్లూరి శ్రీనివాస్,చింత రాజేంద్రప్రసాద్,చకిలం రవి,మురం శెట్టి కుమార్లున్నారు.సోమవారం సిద్దిపేట స్థానిక వైశ్య భవనలో జిల్లా %ఎ105ూా% రీజియన్ 2 జోన్ 2 లోని సిద్దిపేట వాసవి క్లబ్,వాసవి క్లబ్ వనిత వారి సంయుక్త ఆధ్వర్యంలో కొర్తివాడ లక్ష్మణ్ అందించిన ఆర్థిక సహాయంతో సిద్దిపేట ధోభీ గల్లీకి చెందిన నిరుపేద కుటుంబం నర్సింలు,కవిత దంపతుల కూతురి వివాహం సంధర్భంగా పెళ్లికూతురు అమ్మమ్మకు పుస్తె,మట్టెలు,గాజులు అందజేశారు సిద్దిపేట వాసవి క్లబ్ ప్రతినిధులు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గంప కృష్ణమూర్తి, డిస్టిక్ సపోర్టింగ్ ఆఫీసర్ చింత రాజేంద్రప్రసాద్,జోన్ చైర్మన్లు చకిలం రవి,అర్వపల్లి హరికిరణ్,అధ్యక్షులు మురంశెట్టి కుమార్,చిగుళ్ళపల్లి మంజుల,ప్రధాన కార్యదర్శి చిగుళ్ళపల్లి సత్యనారాయణ, గ్రీటింగ్స్ చైర్మన్ మర్యాల వీరేశం,శివ్వ శ్రీనివాస్,జిల్లా శ్రీనివాస్,పోశెట్టి శ్రీకాంత్,పెద్ది శ్రీనివాస్,తడకమడ్ల శంకరయ్య, గౌరిశెట్టి దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బాక నియోజక వర్గంలో ఎవరు ప్రభుత్వ భూమి కబ్జా చెయ్యాలని చూస్తే ఊరుకునేది లేదు

## ◆ దుబ్బాక నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి

సిద్దిపేట,మేజర్ న్యూస్ : దుబ్బాక నియెజకవర్గంలో ప్రభుత్వ భూమిని ఎవరు కబ్జా చెయ్యాలని చూసిన ఊరుకునేది లేదనీ దుబ్బాక నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో దుబ్బాక కాంగ్రెస్ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు.అక్బర్ పేట - భూంపల్లి మండలం చౌదర్ పల్లి గ్రామంలో 294 సర్వే నెంబర్ లో ప్రభుత్వ భూమినీ కొందరు అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకున్నారనీ ఆరోపించారు. గతంలో ఎస్సీ కమిషన్ ద్వారా ప్రభుత్వం సేకరించిన భూమి ఎలా పట్టగా మారింది అని ప్రశ్నించారు.గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలోనీ ఈ అక్రమాలు జరిగాయనీ అన్నారు.బిఆర్ ఎస్ ప్రభుత్వం లో ఆ పార్టీకి చెందిన కొందరు నాయకులు అమ్మితే కొనుగోలు చేశామని చెప్తున్నారనీ అన్నారు.ఎస్సిలకు ఇవ్వాల్సిన భూమిని కొనుగోలు చేశారనీ మండిపడ్డారు. కొందరు బడా బాబుల చేతుల్లోకి ప్రభుత్వ భూములు వెళ్ళాయన్నారు.గతంలోనే ఈ భూములపై సమగ్ర విచారణ చేయాలని కలెక్టర్ కు దరఖాస్తు చేసామనీ తెలిపారు. ఎనెగుర్తి గ్రామంలో కూడా పెద్ద ఎత్తున భూ కబ్జాకు ప్రయత్నిస్తున్నారనీ పేర్కొన్నారు.

చౌదర్ పల్లి భూ అక్రమాల పై సీఎం రేవంత్ రెడ్డిని కలిసి ఫిర్యాదు చేసి




సమగ్ర విచారణ చేయిస్తామన్నారు.దోషులను శిక్షించేలా చర్యలు తీసుకోవాలనీ పేదల భూమి గుంజుకునే ప్రయతం చేస్తే కాంగ్రెస్ పార్టీ ఉరుకోదన్నారు.ధరణి ద్వార జవాన్ భూమి మార్పిడి చేసి కబ్జా చేశారు.జవాన్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందనీ తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు వెంకటస్వామి గౌడ్, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రెండేళ్లలో ఆరు జాతీయ, అంతర్జాతీయ రికార్డులు సాధించిన బుడతడు.

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...అతి చిన్న వయసులో ఆరు జాతీయ అంతర్జాతీయ స్థాయి రికార్డులు సాధించిన రుద్రాన్ష్ ని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అభినందించారు. జీవితంలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశీస్సులు అందించారు. సంగారెడ్డి జిల్లా పటాన్ చెరుకు చెందిన అపురూప, సత్యనారాయణ రెడ్డిల కొడుకు రుద్రాన్ష్ రెడ్డి. అతి చిన్న వయసులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఆరు రికార్డులను సొంతం చేసుకున్నాడు. ఈ బుడతడి కుటుంబం సభ్యులు సోమవారం కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు కలిశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు రుద్రాన్ష్ రెడ్డి నీ అభినందించారు.శారీరకంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడే పిల్లలు విజయాన్ని చేరు అవుతారని కలెక్టర్ పేర్కొన్నారు. చదువుతో పాటే చిన్నప్పటి నుంచి కూడా ఆటలపై విద్యార్థులకు అవగాహనతో పాటు అవకాశం కల్పిస్తే మంచి క్రీడాకారులుగా ఎదుగుతారని సూచించారు. రుద్రాన్ష్ రెడ్డి ఇప్పటివరకు 47 నిమిషాల్లో 3.23 కిలోమీటర్ల దూరం ఏకకాలంలో నడిచి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ సొంతం చేసుకున్నాడు. గంట వ్యవధిలో 4.29 కిలోమీటర్లు ఏకకాలంలో నడిచి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ సొంతం చేసుకున్నాడు. ఏప్రిల్ 9వ తేదీన 4.29 కిలోమీటర్ల దూరాన్ని ఏకకాలంలో నడిచినందుకుగాను ఏషియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ గ్రాండ్ మాస్టర్ టైటిల్ ని కూడా సొంతం చేసుకున్నాడు. అదే సమయం అదే దూరానికి ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ కూడా రుద్రాన్ష్ ను వరించింది.

దాంతోపాటు కళామ్స్ వరల్డ్ రికార్డ్ కూడా ఈ బాలుడు చేజిక్కించుకున్నాడు. ఈ రికార్డులన్నిటికీ ఆ చిన్నారి తాత నరేందర్ రెడ్డి ప్రోత్సాహనందించారు. ఆ బాలుడిని ప్రతి రోజు ఉదయం సాయంత్రం నడక ప్రాక్టీస్ చేయించి రికార్డులను కైవసం చేసుకునే విధంగా తర్ఫీదు ఇచ్చారు. చిన్ననాటి నుంచే ఆ పిల్లవాడికి నడకపై ఆసక్తి ఉండడంతో తాత మరింత ఊతం అందించారు. దీంతో ఆరు రికార్డులు చేసుకోగలిగాడు. రానున్న రోజుల్లో భారతదేశానికి మంచి క్రీడాకారులను తయారు చేస్తామని కుటుంబ సభ్యులు కలెక్టర్ కి తెలిపారు.

# రాజనర్సింహ ఫౌండేషన్ సహకారంతో మెతుకు వాణి కుటుంబానికి చేయూత

## - మాజీ ఎంపీపీ కో ఆప్షన్ సభ్యులు చోటు మియా



రేగోడు మేజర్ న్యూస్: రాజనర్సింహ ఫౌండేషన్ ద్వారా మెతుకు వాణి కుటుంబానికి రూ :30వెయ్యిల చెక్కు అందించి చేయూత ఇవ్వడం జరిగిందని మండల కేంద్రమైన రేగోడు లో సోమవారం మాజీ ఎంపీపీ మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు చోటు మియా తెలిపారు. ఎన్నికల హామీలో భాగంగా వైద్య ఆరోగ్య- సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తనయ త్రిషమ్మ ఇచ్చిన హామీ ప్రకారం అప్పట్లో చికిత్స తీసుకుంటున్న మెతుకు దత్తు సతీమణి వాణి ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరగడం తో ఆయన కుటుంబానికి రాజనర్సింహ ఫౌండేషన్ ద్వారా రూ: 30 వెయ్యిల చెక్కు ను అందించడం జరిగిందని మాజీ కో ఆప్షన్ సభ్యులు చోటు మియా తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఏసిఎస్ చైర్మన్ శ్యామ్ రావు కులకర్ణి, ఏఎంసి డైరెక్టర్లు కల్లేటి శ్రీధర్ గుప్తా, ఫాజిల్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మల్లికార్జున్, మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, పార్టీ శ్రేణులు కృష్ణ, శేఖర్, ఎల్ రాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నుతన చర్చి ప్రారంభోత్సవానికి హాజరైనా మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలోని ఇటికేపల్లి గ్రామంలో నూతన మెథడిస్ట్ చర్చ్ నిర్మాణ ప్రారంభోత్సవ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథులుగా ఆందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ హాజరయ్యారు.పవిత్రమైన దేవుని సన్నిధిలో దైవజనులచే ప్రార్థించుకొని ఆయన ఆశీస్సులు తీసుకున్నారు.ఈయొక్క కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు చేవెళ్ల విఠల్,ప్రధాన కార్యదర్శి శంకర్,యూత్ అధ్యక్షుడు అంజి,మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మైబ్ పాటిల్, వీరభద్రేశ్వర ఆలయ కమిటీ మాజీ చైర్మన్ సంగమేశ్వర్ పాటిల్,మాజీ వరం వైస్ చైర్మన్ తుకారాం,సీనియర్ నాయకులు కిష్టారెడ్డి, రాష్ట్ర నాయకులు సాయికుమార్,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ మోసగాడి లీలలు



సంగారెడ్డి మేజర్ న్యూస్ : ప్రభుత్వ ఉద్యోగుల తో కుమ్మకై పాత్రికేయుల అర్హతల ప్రమాణాలు పాటించకుండా, తప్పుడు సమాచార ప్రమాణ పత్రాల ఆధారంగా రెండొవసారి ఇండ్ల స్థలాలను లబ్ది పొందిన 'జర్నలిస్ట్' పై చర్యలు తీసుకోవాలని 'పిర్యాదు దారుడు ఈశ్వర్' ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేసాడు. గతంలో అవకాశాలను అనుకూలంగా మార్చుకున్న '10 టివి రిపోర్టర్ పి. వి రావు' అనే మోసగాడు కావాలనే దురుద్దేశంతో ప్రభుత్వ అధికారులను సైతం ప్రభావితం చేసి అవినీతికి పాల్పడి ప్రొసీడింగ్స్ నెం. బి / 2246 / 2023 తేదీ. 26-07-2023 ద్వారా అక్రమంగా 'ఇంటి స్థలం పట్టాలను' కేటాయింపులు పొందాడని తెలిసింది. కేటాయించిన ఇంటి స్థలం పట్టాలు, అట్టి పట్టాల ద్వారా సంబంధిత గ్రామ పంచాయతీ ద్వారా అక్రమంగా ఇంటి నిర్మాణ అనుమతులు పొందాడని తెలిసింది. ఎలాంటి నిర్మాణాలు జరుపకుండానే, నిర్మితం లేని ఇండ్లకు ఇంటి నంబర్లు కూడా పొందాడని తెలిసింది. ఈ మోసగాడు ప్రభుత్వానికి తప్పుదోవ పట్టించి పచ్చి మోసం చేసినట్టు.. ప్రత్యేక్షంగా, పరోక్షంగా క్రిమినల్ ఆక్టివిటీస్ చేసినట్టు ఫిర్యాదులో పేర్కొన్నట్టు సమాచారం అందింది. ఈ మోసగాడి తో ప్రభావితం అయిన తహసీల్దార్ అధికారి ఈ క్రిమినల్ చర్యలో భాగంగా సాక్షాత్తు 'తెలంగాణ హైకోర్టు కు' సైతం రిట్ పిటిషన్ నం 24007/ 2023, తేదీ. 29/08/2023, నాడు తహశీల్ధార్, ఫరహీన్ షేక్, ద్వారా వ్రాతపూర్వకంగా తప్పుడు సమాచారం కౌంటర్ అఫిడవిట్ ఫైల్ చేసే విధంగా ప్రభావితం చేశారని, ' పిర్యాదు లో పేర్కొన్నట్లు తెలిసింది. గతంలో ఈ 'జర్నలిస్ట్ మోసగాడు' చేసిన మోసాలపై పోతిరెడ్డిపల్లి రురల్ పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు కబడ్డాయని తెలిసినది. ఈ రకంగానే తప్పుడు ప్రమాణ పత్రాల ద్వారా అధికారులకు మోసంచేస్తూ పలు చోట్ల ప్రభుత్వ పథకాల పేరిట ఇండ్ల స్థలాలు కొట్టేయడంలో '10 టివి రిపోర్టర్ పి. వి రావు' మంచి ప్రవీణ్యం వున్నదని సహచర పాత్రికేయులు చురకలు అంటిస్తుంటారనే విషయం సంగారెడ్డి లో గల పాత్రికేయులకు విదితమే. లోతనై విచారణ చేపడితే ఈయన గారికి 'ఖమ్మం జిల్లా' లో కూడా ప్రభుత్వం ద్వారా ఇండ్ల స్థలాలు లబ్ది పొందివున్నాడనే నిజం నిప్పులాగా బయటికి వస్తుందని సాటి పాత్రికేయులు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. అర్హత కలిగిన పాత్రికేయులకు రావలసిన ప్రభుత్వ లబ్దిని రాకుండా మోసం చేసిన ఈ మోసగాడికి తగిన శాస్తి జరుగవలసిందేనని నష్టం జరిగిన సాటి పాత్రికేయులు బహిరంగంగానే శపిస్తున్నారు. ఏదేమైనప్పటికీ పూర్తి విచారణ చేపట్టి తగిన విధంగా చర్యలు తీసుకొంటామని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చినట్టు పిర్యాదు దారుడు తెలియచేసాడు.